www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

శనివారం 8, మార్చి 2025 | పేజీలు: 04



## ఇందిరమ్మ లబ్ధిదారులకు అవగాహనా సదస్సు..

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-7:

అచ్చంపేట పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు అర్హులైన లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది.ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా ఉంటుందని అదే విధంగా ఏటువంటి పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుంది. ఇందిరమ్మ రాజ్యం ఇంటింట సౌభాగ్యం కలుగుతుందని తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పథకానికి నమూనాగా ఎంపికైన గ్రామాల్లో నిర్మాణాలు ప్రారంభించడానికి మిగతా 2లో..





# ఇసుకాసురులు

## అభివృద్ధి పనుల పేరిట ప్రైవేట్ కాంట్రాక్టర్లకు తరలుతున్న వైనం

- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు బేఖతార్
- పాలేరు, ఆకేరు వాగు నుంచి రాత్రుల్లో గుట్టుగా ఇసుక రవాణా
- ముజాహిద్‌పురం, సోలిపురం, కాకరవాయి నుంచి తరలింపు
- కాంగ్రెస్ నాయకుల పైరవీలు నడుస్తున్నాయంటూ ఆరోపణలు
- తూతూ మంత్రంగా అధికారుల చర్యలు
- అధికార పార్టీ అండదండలతో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు
- పట్టించుకోని రెవిన్యూ, భూగర్భ గనులు, పోలీస్ శాఖ అధికారులు

తిరుమలాయపాలెం, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/కొలిశెట్టి వేణు)-మార్చి 7:

అభివృద్ధి పనులను అడ్డుపెట్టుకొని తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామ సమీపంలోని పాలేరు వాగు నుంచి ఇసుక అక్రమార్కులు అక్రమ దందా సాగిస్తున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో కాకరవాయి, ముజాహిద్ పురం గ్రామాల శివారులో ప్రవహిస్తున్న పాలేరు వాగు నీటిమట్టం తగ్గుతుండటంతో ఇదే అదునుగా ఇసుక అక్రమార్కులు ఇసుక దోపిడీకి తెరతీస్తున్నారు. మిగతా 2లో..



### బీరం సుబ్బారెడ్డి సస్పెండ్

# హర్షణీయం

- మా ఫిర్యాదుపై విచారణ జరిపి సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వివరాలు 02లో..





# ఇసుకాసురులు

(మొదటిపేజీ తరువాయి..)

రాత్రి పగలు తేడా లేకుండా పాలేరు వాగులో ఇసుకను కొల్లగొడుతున్నారు. వర్షాకాలంలో నీటి ప్రవాహ వేగానికి అనుగుణంగా పాలేరు వాగులో ఇసుక మేటలు వేయటంతో వీటిపైన ఇసుక అక్రమార్కుల దృష్టి పడింది. ట్రాక్టర్ల సహాయంతో ఇసుకను తరలించి రహస్య ప్రదేశాలలో డప్పు చేసి రాత్రి వేళల్లో పక్క మండలాలైన మరిపెడ బంగ్లా, మోతే, తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాలకు ఇసుకను తరలిస్తున్నారు. ఓవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇసుక మాఫియా ఉక్కుపాదం మోపాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన వారు తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారు. ట్రాక్టర్ ఇసుకకు రూ.6వేల నుంచి రూ.7వేల పలుకుతుండటంతో ఇసుకాసురులు అడ్డు అదుపు లేకుండా అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. తెల్లవారుజాము మూడు గంటల నుంచి 6 గంటల వరకు విపరీతంగా ఇసుక వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. గ్రామాలలో అభివృద్ధి పనుల పేరు చెప్పి ప్రైవేట్ రోడ్ కాంట్రాక్టర్లు ఎటువంటి చలానాలు తీసుకోకుండానే గ్రామీణ ప్రాంతాల పరిధిలోని పాలేరు వాగు, ఆకేరు వాగుల నుంచి ఇసుక తరులుతున్న ఇసుకపై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కరువైందని తెలుస్తోంది.

**స్థానిక నాయకుల హెచ్చరికలు బేఖాతర్**

ఇసుక తరలిపోతే గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటుతాయని కాకరవాయి గ్రామానికి చెందిన కొందరు కమ్యూనిస్ట్ నాయకులు అక్రమార్కులను హెచ్చరించిన లెక్కచేయడం లేదు. ఇసుక అక్రమార్కులకు అధికార పార్టీ ప్రజాప్రతినిధుల అండదండలు ఉండటంతో అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. భూగర్భ గనులు, రెవిన్యూ, పోలీస్ శాఖ అధికారులు అధికార పార్టీ నాయకుల పైరవీలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమంగా తరలిపోకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# బీరం సుబ్బారెడ్డి సస్పెండ్ హర్షణీయం

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):**

వనపర్తి జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బీరం సుబ్బారెడ్డిని సస్పెండ్ చేయడంపై బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడు తూ వనపర్తి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీసీ కార్పోరేషన్ కమిషనర్ అప్రూవల్ లేకుండా దాదాపు 16 లక్షల రూపాయలు తన డ్రైవర్, అటెండర్ల పేరు మీద చెక్కు రాసి డ్రా చేశారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20న జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా విచారణ జరిపిన కలెక్టర్ అతడిని శుక్రవారం సస్పెండ్ చేశారన్నారు. వనపర్తి జిల్లాలో బీసీ పొలిటికల్ జెఎసి ఫిర్యాదుతో ఇప్పటికే ముగ్గురు జిల్లా అధికారులు (ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి ప్రభు వినయ్ కుమార్, సివిల్ సప్లయ్ కార్పోరేషన్ జిల్లా మేనేజర్ ఇర్ఫాన్, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి బీరం సుబ్బారెడ్డి) సస్పెండ్ అయ్యారని, బీసీ పొలిటికల్ జెఎసి ఎల్లపుడూ ప్రజల కోసమే పనిచేస్తుందని, అవినీతి అధికారులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ఇంకా నలుగురు అవినీతి అధికారులు రాజ్యమేలుతున్నారని, వారు మేల్కొని తీరు మార్చుకోకపోతే వారి అవినీతిపై కూడా బీసీ పొలిటికల్ జెఎసి పోరాటం చేయాల్సి వస్తోందని హెచ్చరించారు. బీసీ పొలిటికల్ జెఎసి ఫిర్యాదుకు స్పందించి వెంటనే విచారణ జరిపి అవినీతి అధికారి బీరం సుబ్బారెడ్డిని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వనపర్తి జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు గుర్రం రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

**పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/సైదులు)-07:** మహిళలు అన్ని రంగాల్లో రాణించి సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఎంఈఓ బుదారపు శ్రీనివాస్, చిట్యాల క్లస్టర్ హెచ్ఎం ఎర్రోజు విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు, స్థానిక మహిళలకు శాలువాలతో సత్కరించి ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సువర్ణ, హైమ, విజయ లలిత, కరుణ, జ్యోతి పాల్గొన్నారు.



# 'ఇందిరమ్మ' లబ్ధిదారులకు అవగాహన సదస్సు

(మొదటిపేజీ తరువాయి..)

అధికారులు సిద్ధం అవుతున్నారు. ఒక్కొక్క ఇంటికి రూ.5లక్షల నిధులను నాలుగు విడతలుగా విడుదల అవుతాయని, బేస్మెంట్ లెవెల్ వరకు రూ.1 లక్ష, లెంటెల్ వరకు రూ.1లక్ష, స్లాబ్ పూర్తి అయిన తరువాత రూ.2 లక్షలు, ఇళ్ళు మొత్తం పూర్తి నిర్మాణం, రంగులు, బాత్ రూమ్, టాయిలెట్ నిర్మాణం పూర్తి అయిన తరువాత చివరి విడత రూ.1 లక్ష లబ్ధిదారుల ఖాతా ల్లో నేరుగా విడుదల చేస్తామని అన్నారు. కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ అధికారులు డీఈ లు,ఏఈలు అన్ని మండలాల తాసిల్దార్లు ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-మర్చి 07:**

లింగాల మండలం అవుసలి కుంట గ్రామంలో మోడల్ ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ముగ్గు పోస్తున్న ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500కె గ్యాస్ సిలిండర్, రైతు 2 లక్షల రుణమాఫీ, రైతు బీమా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తుల్లో అర్హులను గుర్తించి ప్రత్యేకంగా సర్వే నిర్వహించిందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క గ్రామం అభివృద్ధి చెందుతుందని, గ్రామాలలో నెలకొన్న సమస్యలను సీనియర్,జూనియర్ నాయకులు సమన్వయంతో పరిష్కరిస్తూ, మంచి మాటను మైక్‌లో చెప్పండి, చెడును చెవిలో చెప్పండి అంటూ నాయకులతో మాట్లాడారు. అభివృద్ధికి పట్టం కడుతున్న కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాల ఫలాలు ఏదో ఒక రూపంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయన్నారు. అభివృద్ధిని చూడలేక ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. నల్లమలవాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయని అందులో భాగంగానే లింగాల మండలంలో అవుసలి కుంట గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పరిపాలన సౌలభ్యం కోసం నియోజకవర్గంలో ఏర్పడిన గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలను దశల వారీగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ చంద్రశేఖ డీఇ ఆనంద్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు,పట్టణ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్ ,నియోజకవర్గం గిరిజన ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్, మండలం మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పార్టీ నాయకులు ఉల్లంగొండ్ల రాజు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెంచేటి శివ,పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, అచ్చంపేట మార్కెట్ డైరెక్టర్ ముక్తార్, శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ డైరెక్టర్ జనార్ధన్, జ్ఞానేశ్వర్ రెడ్డి, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, రాజల్ యాదవ్, గుత్తి వెంకటయ్య, కురువ శ్రీశైలం,యువజన కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ రాజేష్, కావేటి తరుణ్, తిప్ప రాజు రవి, మల్లీ సలేశ్వరం, హరితేజ గౌడ్, వెంకట్ నాయక్, బాలరాజ్, వెంకటయ్య, నాగరాజు, నందిని, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు సాయి యాదవ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీజేపీ పార్టీకి పెరిగిన ఆదరణ

**పెద్దవంగర, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/సైదులు)-మార్చి 07:**

తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజులు బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని బీజేపీ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. కరీనంగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కొమురయ్య, అంజిరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడాన్ని హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడారు. రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ మూడు స్థానాల్లో రెండింటిలో బీజేపీ విజయం సాధిందని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తలారి సోమయ్య, జలగం ఆనంద్, సాయిని రవి, కట్టోజు భాస్కర్, మెరుగు సందీప్, బానోతు బాలు, కోట కుమార్, బైన కిరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## -అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

మార్చి 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్టుమెంటల్ అధికారులకు పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్న పదో తరగతి పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 36 పరీక్ష



కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో మొత్తం 6,853 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష హాలులోకి సెల్ ఫోన్లను ఎలక్ట్రానిక్ గూడ్స్, గడియారాలు అనుమతించవద్దని తెలిపారు. పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్లదే ప్రధాన బాధ్యత అని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏసీజీ గణేష్,



చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి సీఎం సోదరుడి ఆర్థిక సాయం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామానికి చెందిన అంకె శివరాజు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. శివరాజు మృతి చెందిన విషయాన్ని గ్రామానికి చెందిన దాడి కిష్టరెడ్డి సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొడంగల్ నియోజకవర్గం ఇంచార్జ్ తిరుపతిరెడ్డికి తెలిపారు. ఈ నేపథ్యంలో వెంటనే స్పందించిన తిరుపతి రెడ్డి తక్షణ సాయం కింద 15000 ఆయన ద్వారా అందజేసి శివరాజు సతీమణికి ప్రగాఢ సంతాపం తెలిపారు. అదే గ్రామానికి చెందిన దాడి యోగానంద రెడ్డి 3000 అందజేసి ఘనంగా నివాళు లర్పించారు. శివరాజు గ్రామంలో ప్రతి ఒక్కరితో కలుపుగోలుగా ఉండేవాడని దురదృష్టవశాత్తు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాలు




**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం వనపర్తిలోని జిల్లా ప్రధాన న్యాయస్థానంలో ఘనంగా ఉత్సవాలు జరిగాయి. సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎమ్,ఆర్. సునీత మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాలలో అత్యున్నతమైన స్థానంలో ఉండాలని కోరారు. మహిళలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచిత న్యాయ సేవలు అందిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వీ. రజని మాట్లాడుతూ మహిళా హక్కులు చట్టాల గురించి వివరించారు. అదేవిధంగా పని ప్రదేశాలలో మహిళలను లైంగికంగా వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రైవేటు ప్రభుత్వ ఇతర కార్యాలయాల్లో కచ్చితంగా నలుగురితో కూడిన ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని




సూచించారు. నలుగురిలో ఇద్దరు మహిళలు ఉండాలని ఈ కమిటీలో సంస్థలోని సీనియర్ మహిళ ప్రిసైడింగ్ ఆఫీసర్ గా నియమించబడుతారన్నారు. ఏ మహిళ అయినా లైంగికంగా వేధించబడితే ఈ కమిటీలో ఫిర్యాదు చేస్తే నిజానిజాలు పరిశీలించి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. బాధితురాలు యొక్క సమాచారాన్ని గోప్యంగా ఉంచుతారని పని ప్రదేశాలలో లైంగికంగా వేధించబడిన మహిళలు ధైర్యంగా కార్యాలయంలో ఉన్న ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలలో ఫిర్యాదులు చేయాలని కోరారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు కే. కవిత, బి. రవికుమార్,వై జానకి బి. శ్రీలత పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బందిని సన్మానించిన కళాశాల ప్రిన్సిపాల్ రవి

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 7**

నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు మండలంలోని కొండనాగుల గ్రామంలో ఉన్నటువంటి శ్రీ ఉమామహేశ్వర్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న మహిళ సిబ్బందికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవి, మరియు కళాశాల సిబ్బందితో కలిసి సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కళాశాలలో పనిచేస్తున్న మహిళా బృందానికి అదేవిధంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రస్తుతము మహిళలు పురుషులతో సమానముగా పోటీపడుతున్నారని అదేవిధంగా మానవ మనుగడకు మహిళల ప్రాముఖ్యత ఎంతో ఉంటుందని తెలియజేశారు. మహిళలు అన్ని రకాలుగా పురుషులతో సమానంగా ఎదుగుదల ఉందని తెలియజేశారు. ప్రతి ఇంట్లో ఉన్న మహిళలు చదువుకునే విధంగా కృషి చేయాలని అదేవిధంగా పురుషులకు కూడా తోడ్పాటుగా మహిళలు ఉంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వై ఎఫ్ ఎస్ ఐ కోఆర్డినేటర్ ముంతాజ్ బేగం అధ్యాపకులు డాక్టర్ దూప్ సింగ్, బిజాన్ బాబు, డాక్టర్ ఈశ్వర్ లాల్, డాక్టర్ బాలరాజు, మరియు ఉపాధ్యాయ బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే స్వగ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం

## -ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసిన ఎంపీడీవో సద్గుణ

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**



వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్వగ్రామం మంగంపల్లిలో శుక్రవారం ఎంపీడీవో సద్గుణ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. గ్రామానికి మంజూరైన 12 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ చేసి ముగ్గు పోశారు. ప్రభుత్వం నిర్దేశించిన విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేసి ఆదర్శంగా నిలవాలని లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెంకటరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జన ఔషధ దినోత్సవం లో పాల్గొన్న రాగిరి మోహన్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

భవాని నగర్ పల్లె దావఖానాలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు జన ఔషధ దినోత్సవం సందర్భంగా భవాని నగర్ అధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాగిరి మోహన్ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన మందులు తక్కువ ధరకే అందించాలనే ఉద్దేశంతో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన ఔషధ కేంద్రాలను అందుబాటులోకి తేవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కా ప్రకాష్ రావు, వీర ప్రతాపరెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, అమరేందర్ రావు, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, సురేందర్, కృష్ణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వినోద కృష్ణ రెడ్డి, సత్య లక్ష్మి, విజయ, సూర్య కళ, సుధా, సౌమ్య, కావ్య, లత, రజిని, లలిత, డాక్టర్ జయశీల, ఆశా వర్కర్స్ భాగ్యలక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష ఐక్యవేదిక కృషి చిరస్మరణీయం

**-మాజీ ఎమ్మెల్యే జయరాములు కూతురు భరణి.**

**-సతీష్ యాదవ్ కు ఘన సత్కారం చేసిన జయరాములు కుటుంబీకులు.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి లో వివిధ సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్న అఖిలపక్ష ఐక్యవేదిక కృషి చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే జయరాములు కూతురు భరణి అన్నారు. శుక్రవారం అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ నివాసంలో జయరాములు కుటుంబ సభ్యులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జయరాములు కూతురు భరణి మాట్లాడుతూ స్వర్గీయ తమ తండ్రి మాజీ ఎమ్మెల్యే జయరాములు యాదవ్ పేరును యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఆ మహనీయుడి పేరు వాడుకొని గెలిచిన ఏ నాయకుడు కూడా ఇలా ఆలోచించలేదని బీసీల మనోభావాలు గౌరవించి ఎప్పటికీ స్మరించుకునేటట్లు చేసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి బీసీల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. తమ తండ్రి సేవలను మరిచిపోయే క్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అనేది ముందుకు వచ్చి జయరాములు సేవలను ప్రజలకు వివరించి పాఠశాలకు పేరు పెట్టించే స్థాయికి తీసుకువెళ్లడం సతీష్ యాదవ్ బృందానిదేనని వారు గర్వంగా చెప్పారు. అలాగే జయ రాములు విగ్రహాన్ని కూడా ఏదో ఒక చోట ఆవిష్కరించాలని ఆమె ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జయ రాములు కూతుళ్లు అరుణ రోహిణి భరణి కుమారుడు వశిష్ట అల్లుళ్ళు రంగస్వామి నాయకులు బాబు గౌడ్ వెంకటేశ్వర్లు శంకర్ యాదయ్య రాములు నరసింహ సతీష్ తేజ తిమ్మన్న శివకుమార్ బాలు రాజేష్ యాదవ్ రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## పారిశుధ్య కార్మికుల ధర్నా

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మిరియాల నాగేశ్వరరావు

ఎర్రుపాలెం మండలం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పారిశుధ్య కార్మికులు ఎర్రుపాలెం మండల ఎం డి ఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమమునకు జనసేన పార్టీ బిజెపి పార్టీ మద్దతు తెలిపినది అనంతరావు గారికి మెమోరాండం సమర్పించుట జరిగింది

## పాత బస్టాండ్ పునః ప్రారంభానికి అడుగులు

**-పనులు ప్రారంభించిన మున్సిపల్ అధికారులు**

**-పనులను పర్యవేక్షించిన అఖిలపక్ష ఐక్యవేదిక**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి పాత బస్టాండ్ పునః ప్రారంభానికి అడుగులు పడ్డాయని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ అన్నారు. గత మూడేళ్లుగా అఖిలపక్ష ఐక్యవేదిక తరపున ఎన్నో పోరాటాలు చేస్తే వెళ్లే తమ పోరాటాన్ని మన్నించి పాత బస్టాండ్ పునః ప్రారంభానికి నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అన్నారు. ఈ మేరకు మున్సిపల్ అధికారులు శుక్రవారం జెసిబి సాయంతో పనులు ప్రారంభించడంతో అఖిలపక్ష ఐక్యవేదిక తరపున సందర్శించి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సతీష్ యాదవ్ చెప్పారు. అలాగే 40 ఏళ్లుగా చిరు వ్యాపారాలు చేస్తున్న వారికి మరోచోట స్థలం కేటాయించి ఉపాధి కల్పించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శంకర్ వెంకటేశ్వర్లు యాదయ్య సతీష్ శివకుమార్ బాలు రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి బీరం సుబ్బారెడ్డి సస్పెన్షన్

**-పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి బీరం సుబ్బారెడ్డి సస్పెన్షన్ కు గురైనట్లు పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న భీరం సుబ్బారెడ్డి బీసీ వెల్ఫేర్ శాఖలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినట్లు రాష్ట్ర స్థాయి అధికారులకు పిడిఎస్ యు తరపున గతంలో ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి అవినీతి తేట తెల్లం కావడంతో శుక్రవారం విధుల నుంచి తప్పించినట్లు సమాచారం అందిందని వారు తెలిపారు. ఇకనుంచి ఎవరైనా పేద విద్యార్థులకు చెందిన నిధులను దుర్వినియోగం చేస్తే వారిపై గట్టి పోరాటం చేసి విజయం సాధిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాయికిరణ్ గణేష్ రాము రాఘవేంద్ర కృష్ణారెడ్డి బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ జూబ్లీ క్లబ్ లో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా కేంద్రంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్ లో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయి. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సత్యశీలారెడ్డి, కృష్ణారెడ్డిల ఆహ్వానం మేరకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ప్రతి ఏటా క్లబ్ కార్యదర్శి కృష్ణారెడ్డి, కాంతారెడ్డిల తల్లిదండ్రులైన నారమ్మ గారి నర్సిరెడ్డి, శంకరమ్మల పేరిట షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించే ఆనవాయితీ కొనసాగుతూ వస్తోంది. గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన క్లబ్ సభ్యులు బాదం పాండు ను స్మరించుకుంటూ ఉమ్మడి జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పోటీలలో పాల్గొనేందుకు తరలివచ్చారు. క్రీడాకారులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో తమ పనులు చేసుకుంటూనే ఉదయం లేక సాయంత్రం తప్పకుండా కొంత సమయాన్ని కేటాయించి ఏదో ఒక క్రీడా ఆడాలని సూచించారు. పిల్లలు మాదకద్రవ్యాలు, డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు క్రమశిక్షణలో పెట్టాలని కోరారు.

## రేవల్లి తహసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి 32 లక్షలు మంజూరు

**-ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

రేవల్లి నూతన తహసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి 32 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని జారీ చేశారని తెలిపారు. తాను నూతన భవన నిర్మాణానికి గతంలో రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా ఆయన స్పందిస్తూ నిధులు మంజూరు



చేశారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు.